## క్రికెటర్ గొంగడి త్రిషకు రూ.కోటి నజరానా

హైదరాబాద్.అమృత్ తెలంగాణ: అండర్-19 మహిళా టీ20 క్రికెట్ వరల్డ్ కప్‌లో రాణించిన భద్రాచలానికి చెందిన క్రికెటర్ గొంగడి త్రిషను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎంను త్రిష మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా సీఎం ఆమెన శాలువాతో సత్కరించి రూ..కోటి నజరానాను ప్రకటించారు. భవిష్యత్‌లో భారత్ తరపున మరిన్ని టోర్నీల్లో పాల్గొని ఆడాలని సీఎం ఆకాంక్షించారు. టీ20 ప్రపంచకప్ సభ్యురాలైన ధృతి కేసరితో పాటు టీమ్ హెడ్‌కోచ్ నౌషీన్, ట్రైనర్ షాలినికి రూ. 10లక్షల చొప్పున నజరానాను సీఎం రేవంత్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ క్రీడా చైర్మెన్ శివ సేనారెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శి షహనవాజ్ ఖాసీం, సోని బాలా దేవి తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

## ఓయూలో విద్యార్థుల రాస్తారోకో

ఓయూ :అమృత్ తెలంగాణ: హాజరు శాతంతో పనిలేకుండా పరీక్ష ఫీజు చెల్లించే అవకాశం కల్పించాలని కోరుతూ హైదరాబాద్ ఓయూ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు బుధవారం ఆందోళన చేపట్టారు. అనంతరం ర్యాలీగా వెళ్లి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. తక్షణమే విద్యార్థులందరికీ పరీక్ష ఫీజు చెల్లించే అవకాశం కల్పిస్తూ.. వెబ్‌సైట్‌ను ఓపెన్ చేయాలని కోరారు. అనంతరం వారు ప్రిన్సిపాల్ ప్రొ.కాశింతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. కనీస హాజరు శాతం ఉన్నవాళ్లకు అవకాశాన్ని కల్పించే ప్రయత్నం చేస్తామన్నారు. కనీస హాజరు శాతం లేని విద్యార్థులను ఎలా అనుమతివ్వాలని, దీనివల్ల ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. అస్సలు క్లాస్‌లకు రాని విద్యార్థులకు (0 శాతం హాజరు ఉన్నవారికి) బ్యాక్‌లాగ్‌లో పరీక్ష రాసే అవకాశాన్ని కల్పిస్తామని హామీనిచ్చారు. ఆ బ్యాక్‌లాగ్‌లో పరీక్ష రాసేవారిలో అత్యంత పేదలు ఉంటే పరీక్ష ఫీజును తానే స్వయంగా చెల్లిస్తానని హామీనిచ్చారు. దాంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.

సంపుటి: 01 సంచిక : 136. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ గురువారం.06.02.2025 పేజీలు:4, వెల:రూ.1.00

# 17.03 లక్షల మందికి లబ్ధి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బుధవారం నుంచి ఎకరా వరకు సాగులో ఉన్న భూములకు రైతుభరోసా జమ చేయడం ప్రారంభమైందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు వెల్లడించారు. 17.03 లక్షల మంది రైతుల అకౌంట్లలో డబ్బులు జమ కానున్నట్టు తెలిపారు. ఈ నిధులను నిర్ణీత కాల వ్యవధిలో చెల్లించుటకు రేవంత్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్టు మంత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతు భరోసా ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం రూ.1126.54 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. ఇప్పటికే రైతుబంధుకు రూ. 7625 కోట్లు, రుణమాఫీకి రూ.20,616.89 కోట్లు, రైతు బీమాకు రూ.3000 కోట్లు విడుదల చేసినట్టు పేర్కొన్నారు. పంటలకు గిట్టుబాటు ధరల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. రూ. 14,893 కోట్లతో 20,11,954 మెట్రిక్ టన్నుల పత్తిని మద్దతు ధరకు సేకరించినట్టు వివరించారు. పత్తి పంటను పూర్తిగా సేకరించేందుకు గడువు కోరామని తెలిపారు. రూ.406.24 కోట్లతో సోయాబీన్, పెసర్లు, కందులను మార్క్‌ఫెడ్ ద్వారా రైతుల వద్ద నుంచి మద్దతు ధరకు కొనుగోలు చేశామని వివరించారు. వానాకాలం రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తులను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. యాసంగిలో 48.06 లక్షల మెట్రిక్ టన్నులు, రూ.10,547 కోట్లు ఉండగా, ఖరీఫ్‌లో 52.51 లక్షల మెట్రిక్ టన్నులు, రూ.12,178.97 కోట్లు చెల్లించామని తెలిపారు. సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ ఇచ్చి కొన్న ప్రభుత్వం అందుకు రూ. 1154 కోట్లు ఖర్చు చేసిందని పేర్కొన్నారు. ఈ యాసంగికి కూడా సన్నాలకు బోనస్ కొనసాగించాలని ఆదేశించారు. పసుపు, మిరప పంటలకు మద్దతు ధర నిర్ణయించేందుకు కేంద్రానికి విజ్ఞప్తి చేశామని గుర్తు చేశారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా విత్తనాలు, ఎరువుల సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు



తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల వాటాల్లో మాదిగలకు అన్యాయం




బంజారాహిల్స్ :అమృత్ తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల వాటాల్లో మాదిగలకు అన్యాయం జరిగిందని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ అన్నారు. మాదిగలకు 9 కాదు 11 శాతం రిజర్వేషన్లు దక్కాలన్నారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏండ్లుగా పోరాడుతూనే ఉన్నామని తెలిపారు. చాలా కమిషన్లు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నివేదికలు ఇచ్చాయని గుర్తు చేశారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ అమలు చేస్తున్నట్టు ప్రకటించడం పట్ల ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదులు చెప్పారు. అయితే వర్గీకరణ అశాస్త్రీయంగా ఉందన్నారు. వర్గీకరణ ద్వారా మాదిగలకురావాల్సిన వాటాకంటే 2 శాతం తక్కువ రిజర్వేషన్లు వచ్చాయన్నారు. 15 లక్షల జనాభా ఉన్న మాలలకు 5 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని, 32 లక్షల మంది ఉన్న మాదిగలకు ఏ ప్రాతిపదికన తీసుకున్నా 11 శాతం రావాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సర్దుబాటు చేసుకోవాలనడం సరికాదని, నిర్ణయాన్ని పున్ణపరిశీలించి మాదిగలకు న్యాయం చేయాలని కోరారు. జాతి కోసం కృషి చేయని మంత్రి దామోదర రాజనర్సింహ తమకెందుకని నిలదీశారు. వారి జాతి కోసం రిజర్వేషన్లు చేజారకుండా కృషి చేయడంలో ఎమ్మెల్యే వివేక్ సఫలమయ్యారని, తమ జాతి కోసం రిజర్వేషన్ల వాటాను సాధించడంలో దామోదర రాజనర్సింహ విఫలమయ్యారని చెప్పారు. ఆయనను తాము మంత్రిగా చూడటం లేదన్నారు. దామోదర ఎందుకు మౌనంగా ఉన్నారో చెపాలన్నారు. ఆయనను మాదిగలు ఎప్పటికీ క్షమించరని, మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మాదిగ సామాజిక తరగతిలో ఇద్దరు ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వాలని కోరారు. ఫిబ్రవరి 7న తలపెట్టిన వేల గొంతులు- లక్షల డప్పుల సాంస్కృతిక మహాప్రదర్శనను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. నూతన తేదీని త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ఆ కార్యక్రమం స్థానంలో 15 రోజుల తర్వాత సాంస్కృతిక మహౌత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నేత వెంకటేష్, పృథ్వీ, నల్లగొండ గద్దర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గిరిజన సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) చెప్పారు. గురువారం ఎస్టీ ఎమ్మెల్యేలంతా సీఎం ఎ.రేవంత్‌రెడ్డితో భేటీ కానున్నట్టు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని మాసాబ్ ట్యాంక్‌లోని దామోదర సంజీవయ్య సంక్షేమ భవన్‌లో ఎస్టీ ఎమ్మెల్యేల సమావేశం నాలుగు గంటల పాటు జరిగింది. అందులో మంత్రి సీతక్క తో పాటు ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, ఎమ్మెల్యేలు మురళీనాయక్, రామ్‌దాస్ నాయక్, వెడ్మ బొజ్జు, జారె ఆదినారాయణ, కోవా లక్ష్మి, అనిల్ జాదవ్, తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, బాలునాయక్, ట్రైకార్ చైర్మెన్ బెల్లయ్య నాయక్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, ఆ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అటవీ శాఖ అధికారులు ఆదివాసీలను గిరిజనులను ఇబ్బందులు పెడుతు న్నారని ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఏజెన్సీ ఏరియాలోనీ సాగు భూముల్లో బోర్లు వేయకుండా, పవర్ లైన్స్ రానీయకుండా అటవీ శాఖ అడ్డు కుంటున్నారని ఫిర్యాదు చేశారు. ఫారెస్ట్ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో ఉమ్మడి సమావేశాన్ని ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో అటవీ శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయించి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తానని మంత్రి సీతక్క హామీనిచ్చారు. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నుంచి గిరిజనుల అభివృద్ధి కోసం అధిక నిధులు రప్పించేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ ..పదేండ్లలో గత ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి, సంక్షేమంపై నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. పోడు సమస్యలను పట్టించు కోలేదనీ, ఐటీడీఏలను బలహీనపరిచిందని చెప్పారు. ఇందిరా జలప్రభ వంటి పథకాలకు నీళ్లు కేటాయించకుండా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఎస్టీ ఎమ్మెల్యేల సమావేశంలో చర్చించిన అంశాలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవల కోసం రూ. 2 కోట్లు కేటాయిస్తున్నామని మంత్రి సీతక్క ప్రకటించారు. ఈ నెల 15న ప్రతి గిరిజన పాఠశాలలోనూ, తండాల్లోనూ సేవా లాల్ జయంతి ఉత్సవాలను



జరపాలని పిలుపు నిచ్చారు. ఎస్టీల సామాజిక ఆర్థిక స్థితుగతులపై అధికారులు నివేదిక సమర్పించాలని సూచించారు. ఆ నివేదిక ఆధారంగా బడ్జెట్‌లో ప్రత్యేక పథకాలు రూపొందిస్తామన్నారు. ఎస్టీ సంక్షేమ శాఖకు కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకో వాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో, ఐటీడీఏ ఏరియాల్లో పనులు చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గిరిజన పాఠశాలల్లో, వసతి గృహాల్లో తాగునీరు, టాయిలెట్ల నిర్మాణం, భవనాల నిర్మాణం కోసం రూ. 250 కోట్లు కేటాయిస్తున్నామని ప్రకటించారు. గిరిజన పాఠశాలల్లో ఉపాధ్యాయుల, హాస్టల్ సిబ్బంది ఖాళీల జాబితాను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సీఎంతో చర్చించి ఆ పోస్టుల భర్తీ ప్రక్రియ మొదలుపెడతామన్నారు.

# రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ..

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి బుధవారం బహిరంగ లేఖ రాశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన అసమగ్ర కులగనన సర్వేపై పార్లమెంట్ ను తప్పుదోవ పట్టిస్తారా..? అంటూ రాహుల్ గాంధీని ప్రశ్నించారు. లక్షలాదిమంది వివరాలను సేకరించకుండానే కులగననా సర్వేను తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందంటూ లోక్ సభలో రాహుల్ గాంధీ పేర్కొనడం పార్లమెంట్ ని తప్పుదోవ పట్టించడమేనని ఆరోపించారు. ఈ క్రమంలో తెలంగాణలోని బీసీలకు రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ సాక్షిగా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలనే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేదని తెలిపోయిందన్నారు. బీసీల జనాభాను తగ్గించి..



వెనకబడిన వర్గాలకు దారుణంగా వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. తప్పులతడకగా తీసిన లెక్కలతో సర్వే పూర్తయిందడం ముమ్మాటికి మోసం చేయడమేనని లేఖలో పేర్కొన్నారు కేటీఆర్. కాంగ్రెస్ సర్కార్ యూ టర్న్ తీసుకోవడంతో.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ బూటకం అని తేలిపోయిందన్నారు. పదేళ్ల క్రితం అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల సంఖ్య ఒక కోటి 85 లక్షలు గా తేలిందని.. రాష్ట్ర జనాభాలో ఇది 51% వచ్చిందని గుర్తు చేశారు. ఇక మైనారిటీల్లో ఉన్న బీసీలను కూడా కలిపితే బీసీల సంఖ్య ఏకంగా 61% కి చేరిందని స్పష్టం చేశారు. అలాంటిది 10 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం కులగన సర్వేలో బీసీల జనాభా ఒక కోటి 64 లక్షలకు ఎలా తగ్గిందని, 46% కి ఎలా పడిపోయిందో చెప్పాలని రాహుల్ గాంధీని ప్రశ్నించారు కేటీఆర్.

# 'రక్షణ'కే అధిక నిధులు

న్యూఢిల్లీ:అమృత్ తెలంగాణ: కేంద్ర బడ్జెట్‌పై విశ్లేషణలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రధాన స్రవంతి మీడియా సంస్థలు ఈ బడ్జెట్‌ను ఎంతో గొప్పగా అభివర్ణిస్తున్నప్పటికీ గణాంకాలను లోతుగా పరిశీలిస్తే కీలకమైన అంశాలు వెలుగు చూస్తున్నాయి. గత పది సంవత్సరాల కాలంలో భారత రక్షణ బడ్జెట్ రెట్టింపు అయింది. ఇటీవల ప్రకటించిన బడ్జెట్‌లో కేటాయింపులు రూ.6.8 లక్షల కోట్లు దాటాయి. అయినప్పటికీ రక్షణ సిబ్బందిలో అసంతృప్తి కన్పిస్తూనే ఉంది. దానికి కారణాలు అనేకం. ఆయుధాలు కొనుగోలు చేస్తున్నప్పటికీ అవి ఆలస్యంగా చేరుతున్నాయి. కీలకమైన ఆధునీకరణ ప్రాజెక్టులు సంవత్సరాల తరబడి నత్తనడక నడుస్తున్నాయి. బడ్జెట్‌లో సుమారు నాలుగో వంతు పెన్షన్లకే పోతోంది. రికార్డు స్థాయిలో ఖర్చు చేస్తున్నా సైన్యాన్ని నిస్తేజం వీడడం లేదు. రక్షణ రంగానికి చేస్తున్న అధిక కేటాయింపుల కారణంగా విద్య, ఆరోగ్యం వంటి కీలక రంగాలు దెబ్బతింటున్నాయి. వీటిని పాలకులు నిర్లక్ష్యం చేస్తూనే ఉన్నారు. దేశంలోని అనేక పాఠశాలలు నిధుల కొరతతో కూనారిల్లిపోతున్నాయి. చాలా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు సైతం లేవు. ఆందోళన కలిగించే విషయమేమంటే విద్యార్థుల్లో ఆత్మహత్యల రేటు అన్నదాతల ఆత్మహత్యల రేటును దాటిపోయింది. విద్యా రంగంపై పడుతున్న ఒత్తిడిదానిని నిర్లక్ష్యం చేస్తున్న తీరుకు ఇది అద్దం పడుతోంది. ఆరోగ్య రంగం పనితీరు కూడా ఏ మాత్రం ఆశాజనకంగా లేదు. దేశ జనాభా ప్రకారం చూస్తే ఆస్పత్రుల్లో ఇంకా 24 లక్షల పడకలు అవసరమవుతాయి. అంటే లక్షలాది మందికి అవసరమైన వైద్య సేవలు అందడం లేదు.

విద్యా రంగంపై అలసత్వం

దేశ సరిహద్దులను పటిష్టపరచడం అవసరమే. అయితే కీలక రంగాల విషయంలోనూ ప్రభుత్వం తగినంత శ్రద్ధ కనబరచాల్సిన అవసరం ఉంది. విద్యా రంగానికి బడ్జెట్ కేటాయింపులు అరకొరగానే ఉంటున్నాయి. గత సంవత్సరం విద్యపై ప్రభుత్వ వ్యయం జీడీపీలో కేవలం 2.9 శాతంగా మాత్రమే ఉంది. కోఠారీ కమిషన్ సిఫార్సు చేసిన ఆరు శాతం కంటే ఇది చాలా తక్కువ. 2015-16 నుండి నిధుల కేటాయింపు పెరిగినప్పటికీ విద్యా రంగం తీవ్రమైన మౌలిక సదుపాయాలు, సిబ్బంది కొరతను ఎదుర్కొంటూనే ఉంది. ముఖ్యంగా అర్హత కలిగిన అధ్యాపకుల కొరత అధికంగా ఉంది. దేశంలో 12 లక్షలకు పైగా ఉపా ధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పాఠశాలల్లోని తరగతి గదులు విద్యార్థులతో కిక్కిరిసిపోతున్నాయి. అనేక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల దామాషా 50:1 దాటిపోయింది. అన్నింటి కంటే దారుణమైన విషయమేమంటే ప్రభుత్వం నియమించిన ఉపాధ్యాయుల్లో




40 శాతం మందికి తగిన అర్హతలు లేవు. ఫలితంగా విద్యార్థుల అభ్యాసంపై ప్రతికూల ప్రభావం పడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత ఘోరంగా ఉంటోంది. అక్కడ మౌలిక సదుపాయాలు లేవు. కాలం చెల్లిన పాఠ్యాంశాలతోనే బోధన జరుగుతోంది. లక్షలాది మంది విద్యార్థుల విద్యా నాణ్యత దెబ్బతింటోంది.

విధానాలు ఘనం అమలు పేలవం

గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య వ్యత్యాసం కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది. దేశ జనాభాలో 70 శాతం మంది గ్రామాల్లోనే నివసిస్తున్నప్పటికీ వారికి 40 శాతం ఆస్పత్రి పడకలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. నర్సులు, రోగుల నిష్పత్తి కూడా 1:670గా ఉంది. సిఫార్సు చేసిన 1:300 కంటే ఇది చాలా తక్కువ. పేదలు, మధ్య తరగతి ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన ప్రభుత్వ దవాఖానాలు నిధులు, సిబ్బంది, మౌలిక సదుపాయాల కొరతను ఎదుర్కొంటున్నాయి. ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆధునిక వైద్య పరికరాలు, తగినంత మంది సిబ్బంది ఉన్నప్పటికీ ఆరోగ్య సేవల ఖర్చు ఎక్కువ కావడంతో అవి లక్షలాది మందికి అందుబాటులో లేవు. దయనీయమైన పరిస్థితి ఏమిటంటే కేటాయించిన నిధులను కూడా ప్రభుత్వం పూర్తిగా వినియోగించుకోలేకపోతోంది. బడ్జెట్ అంచనాలతో పోలిస్తే వాస్తవ ఖర్చు తక్కువగా ఉంటోంది. విధానాలు ఘనంగానే ఉంటున్నా వాటి అమలు పేలవంగా ఉంటోంది. కేటాయింపులు కేవలం కాగితాలపై మాత్రమే కన్పిస్తున్నాయి.వాటి ఫలితాలు మాత్రం ఎక్కడా కన్పించడం లేదు. దేశంలో ఆరోగ్య రక్షణ కోసం ప్రజలు చేస్తున్న వ్యయంలో 62.6 శాతం వారి జేబుల నుండి వెచ్చిస్తున్నదే.

# హెచ్1బీ ఆటోరెన్యూవల్ రద్దు?

### తీర్మానం పెట్టిన రిపబ్లికన్ సెనెటర్లు

### భారతీయులపైనే అధిక ప్రభావం

### ఆ దిశగా ట్రంప్ చర్యలు

శ్వేతసౌధం: హెచ్-1బి, ఎల్ 1 వంటి వర్క్ వీసాల పొడిగింపును ట్రంప్ సర్కార్ త్వరలో రద్దు చేసే అవకాశం వుంది. అమెరికాలో ఉద్యోగాలు చేసుకోవడానికి అవకాశం కల్పించే ఈ వీసాల ఆటోమేటిక్ రెన్యువల్ కాలాన్ని అప్పటికి వున్న 180 రోజుల నుంచి 540 రోజులకు పెంచుతూ బైడెన్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఆ నిర్ణయాన్ని రద్దు చేయాలని కోరుతూ ఇద్దరు రిపబ్లికన్ సెనెటర్లు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఇమ్మిగ్రేషన్‌పై, కఠినమైన వర్క వీసా నిబంధనలపై ట్రంప్ సర్కార్ తీవ్రమైన చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో బైడెన్ కాలం నాటి ఈ నిర్ణయాన్ని రద్దు చేయాలని సెనెటర్లు కోరారు. జనవరి 31న సెనెటర్లు జాన్ కెన్నడీ, రిక్ స్కాట్‌లు కాంగ్రెస్ సమీక్షా చట్టం కింద తీర్మానం ప్రవేశపెట్టారు. ఆ నిబంధనను సవరించాలని వారు కోరారు. కఠినంగా ఇమ్మిగ్రేషన్ చట్టాన్ని అమలు చేయడాన్ని ఈ ప్రమాదకరమైన నిబంధన దెబ్బ తీస్తుందని జాన్ కెన్నడీ పేర్కొన్నారు. ఇమ్మిగ్రెంట్ల వర్క పర్మిట్లను ఆటోమేటిక్‌గా 540 రోజులకు పొడిగిస్తూ బైడెన్ ప్రభుత్వం ఈ నిబంధన తీసుకువచ్చిందని చెప్పారు. దీనివల్ల అమెరికన్ల భద్రత విషయంలో రాజీ పడినట్లవుతుందని, ఇమ్మిగ్రేషన్ చట్టాల అమలు ప్రయత్నాలకు ఆటంకం కలుగుతుందని పేర్కొన్నారు. స్కాట్ కూడా ఈచర్యను ఖండించారు. ఈ




నిబంధనను సవరించకపోతే అమెరికాలో అక్రమంగా నివసించే వారిని గుర్తించడం చాలా కష్టమైపోతుందని వారు పేర్కొనారు. ఈ ఏడాది జనవరి 13న హెూం ల్యాండ్ భద్రతా వ్యవహారాల విభాగం తీసుకువచ్చిన ఆ నిబంధన ఇమ్మిగ్రెంట్లు, శరణార్థులు, గ్రీన్‌కార్డు దారులు, హెచ్-1బీ, ఎల్-1 వీసాదారుల భాగస్వాములు ఇలా చాలామందికి వర్తిస్తుంది. ముఖ్యంగా అమెరికాలో వర్క్ వీసాలపై పనిచేసే భారతీయులకు ఇది చాలా ప్రయోజనకారిగా వుంది. వర్క్ పర్మిట్ల పునరుద్ధరణలో జాప్యం జరిగినా వాటిని ఈ నిబంధన పరిష్కరిస్తోంది. తాజాగా రిపబ్లికన్ సెనెటర్లు పెట్టిన తీర్మానంపై ట్రంప్ చర్యలు తీసుకుని ఆటో రెన్యువల్‌ను రద్దు చేసినట్లైతే అది భారతీయులకే ఆందోళన కలిగించే అంశం. అమెరికాలో 3,86,000మందికి హెచ్-1బి వీసాలు జారీ చేయగా వారిలో 72.3శాతం మంది భారతీయులే. 2022లో ఈ సంఖ్య 77శాతంగా వుంది

## ఇసుక అక్రమరవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు తాసిల్దార్ సోమ శ్రీనివాస్,




సమావేశంలో మాట్లాడుతున్న తాసిల్దార్. ఎస్ఐ.

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఫిబ్రవరి 5 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం రెవెన్యూ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సోమ శ్రీనివాస్, మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి అక్రమ రవాణా అరికట్టాలన్నారు. కార్యదర్శులు ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకుని విజిలెన్స్ టీం వారికి సమాచారం అందించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై సాయి కిరణ్, గిర్ధవర్ వేణుగోపాల్, సుమలత, కార్యదర్శులు కైలాస్, గంగాజల, నవనీత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## మల్లేష్ మృతదేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి,




నిర్మల్ జిల్లా కుంటాల ఫిబ్రవరి 5 అమృత్ తెలంగాణ కుంటాల మండలంలోని సూర్యపూర్, గ్రామానికి చెందిన దొంతుల మల్లేష్, మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి పార్థివదేహాన్నికి నివాళులు అర్పించడం జరిగింది ఆయన వెంట పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## బీసీ లను నమ్మించి మోసం చెస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### తెలంగాణ బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్, సుంకెటపో శెట్టి



తెలంగాణ బిసి హక్కుల ఉమ్మడి జిల్లా కన్వీనర్ సుంకేట పోశెట్టి,

నిర్మల్ జిల్లా భైంసా ఫిబ్రవరి 5 అమృత్ తెలంగాణ భైంసా పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీల కుల గణన సర్వే రిపోర్ట్ పూర్తిగా తప్పులా తడక అని తెలంగాణ, బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్, సుంకెటపో శెట్టి, అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచక,, పడ్డారు. 2014లోసమగ్ర కుటుంబ సర్వేలో 51. శాతం ఉంటె 2024లో 46. శాతం ఎలా ఉంటారని అంటె రెడ్డిల పాలనలో బీసీలకు అన్యాయం జరుగుతుందని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా బీసీలు చైతన్యం కాకుంటే సకల సామజిక రంగాల్లో బీసీ లకు మోసం దగా జరుగుతూనే ఉంటుంది. కావున ఇకనైనా బీసీలమీద కాంగ్రెస్ ప్రభుత్వంకు నిజాయితీ చిత్త శుద్ధి ఉంటె బీసీల వాస్తవ జనాభాను ప్రకటించి 55. శాతం రిజర్వేషన్ల ను అమలు చేయాలని డిమాండు, చేశారు. లేని ఎడల రానున్న స్తానిక ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగఓడించి తీరుతామని సుంకెటపో శెట్టి హెచ్చరించారు.

## ఎస్.జె.డబ్ల్యు.హెచ్.ఆర్సీ. సేవలు అభినందనీయం ...... నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



కలెక్టర్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం




ఏఎస్పీ రాజేష్ మీనా, చేతుల మీద క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 5 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలో బుధవారం సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆర్గనైజేషన్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆవిష్కరించడం జరిగింది. ఎస్.జె.డబ్ల్యు.హెచ్.ఆర్సీ. ఆర్గనైజేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు గర్వించదగినవని తెలియజేశారు. అదే విధంగా నిర్మల్ జిల్లా ఏఎస్పీ రాజేష్ మీనా, కార్యాలయంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిపారు. ఆర్గనైజేషన్ ప్రతినిధులు చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజలలో చైతన్యం తీసుకు, ఓటు హక్కుపై, మాదకద్రవ్యాలపై పలు జూనియర్ కమ్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించడం చాలా అభినందనీయమని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది ద్వారా ఎటువంటి సహకారాలు కావాలన్నా అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ జనరల్ సెక్రటరీ లయన్ మామిడాల మనోహర్, సౌత్ ఇండియా చైర్మన్ డాక్టర్ గంప హనుమాగౌడ్, తెలంగాణ ఉత్తర రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి, నిర్మల్ జిల్లా చైర్మన్ రాపర్తి అనుష నిర్మల్ జిల్లా వైస్ చైర్మన్ లక్ష్మణ రావు పటేల్,ముధోల్ తాలూకా వైస్ చైర్మన్ వాల్కోట్ పెంటాజీ మరియు వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నిర్మల్ పోలీస్...... మీ పోలీస్.

### పతకాలు గెలిచిన పోలీస్ క్రీడాకారులను అభినందించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర 3వ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్- 2025 కరీంనగర్ లో జరిగినది. ఇట్టి మీట్ లో బాసర జోన్-2, తరపున నిర్మల్ పోలీస్ క్రీడాకారులు రెండు పతకాలు సాధించారు. ఇంకా అనేక క్రీడల్లో క్వార్టర్ ఫైనల్ దాకా వెళ్లి తమ సత్తా చాటారు. నిర్మల్ పట్టణ పాలిస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న పీ కల్యాణి మహిళా కానిస్టేబుల్ ఆర్చరీ 30 మీటర్ల విభాగంలో బంగారు పతకం, ఏఆర్ ముఖ్య కార్యాలయం లొ పనిచేయు ముత్యం కానిస్టేబుల్ 100 మీటర్ల విభాగం లో కాంస్య పతకం సాధించాడు. ఇంకా క్రీడల్లో రాణిస్తూ జాతీయ స్థాయికి ఎదగాలని , జిల్లా లో పోలీస్ క్రీడాకారులకు అన్ని విధాలుగా తొడుంటామని చెప్పారు.

క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం అవుతుందని అందరూ క్రీడల్ని ప్రోత్సహించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఐ రామ్ నిరంజన్ రావు, ఆర్.ఎస్ఐ రవి కుమార్ మరియు పోలీస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఏకసభ్య కమీషన్ సమర్పించిన SC రిజర్వేషన్ ల వర్గీకరణ నివేదిక ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యధాతథంగా ఆమోదించింది



మాల సంఘం ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఏకసభ్య కమీషన్ సమర్పించిన SC రిజర్వేషన్ ల వర్గీకరణ నివేదిక ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యధాతథంగా ఆమోదించింది .మొదటి కేటగిరి 1%,2వ కేటగిరి కి మాదిగ ఉపకులాలు (18)వీరికి 9%,3వ కేటగిరి కి మాలలు మరియు ఉపకులాలు (26)వీరికి 5% కేటాయించటం జరిగింది. మొన్న చేసినటువంటి సమగ్ర కుటుంబం సర్వేలో మాల అని ప్రతియెక కాలనీ చూపించక పోవడం వర్గీకర్ణ కుట్ర లోని భాగం.ముఖ్యమంత్రి ప్రకటించిన ఈ వర్గీకరణ ఉపసంఘం లో కానీ, ఏకసభ్య కమీషన్ లో కానీ మాలల ప్రతినిధులు లేకుండానే కమిటీని వేసి ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని మాల జాతి అంతటిని అవమానం పరచటం జరిగింది అలాగే ఒక జాతి కి వతాసు పలుకుతూ మాల జాతి ని అవమాన పరచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వర్గీకరణ అంశాలను పునం పరిశీలించాలని జిల్లా మాల సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది. అసెంబ్లీలో ప్రకటించిన వర్గీకరణ బిల్లు ను తీవ్రంగా వ్యతిదేకంగా ,దానికి నిరసనగా జిల్లా మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి,వర్గీకరణ బిల్లు-2025 ను మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిషిట బొమ్మ ను Collector Chowk నందు దహనం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా అధ్యక్షులు కొపుల రమేష్ గారు, ప్రధాన కార్యదర్శి సుధాకర్ గారు,గౌరవ అధ్యక్షులు మేకల మల్లన్న ,మాజీ అధ్యక్షులు మెట్టు ప్రహ్లాద్, ఉపాధ్యక్షులు ఏర్పాటు సుధీర్, సంయుక్త కార్యదర్శి ములకల రాజేశ్వర్, సీరియర్ నాయకులు సంగతి అశోక్, మేదరి స్వామి, పాశం రాఘవేంద్ర, నల్ల రాజేశ్వర్, ముఛ రఘు,మలపతి సుభాష్, జగదీష్, రమేష్, ప్రదీప్, భూమన్న, నరిసిములు, రాములు,ఊశన్న, లింగన్న, శేఖర్, దౌడి Pochanna,Kaipath,chandra shekar,Linganna తదితరులు పాల్గొన్నారు

## 12వ వార్డు మాజీ కౌన్సిలర్ దంపతులు పౌజియ షబ్బీర్ పాష లను ఘనంగా సన్మానించిన సుభాష్ నగర్ వడ్డెర సంఘ మహిళలు సంఘ నాయకులు



అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ ఖానాపూర్ మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ పౌజియా షబ్బీర్ పాషా లను వడ్డెర సంఘ పెద్దలు మరియు మహిళలు కలిసి ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగ వడ్డెర కమిటీ పెద్దలు మాట్లాడుతూ అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల ప్రజా సమస్యల పై నిరంతరం కృషి చేసినందుకు ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశామని ఇక ముందు కూడ ప్రజా క్షేత్రం లో ఉంటూ సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు అల్లెపు రవి, అల్లెపు సోములు,చెల్ల వెంకటస్వామి,ఓర్సు లక్ష్మీ, పోసాని,రాణి, కవిత,సత్య తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ గ్రామీణ కేజీబీవి పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాలు.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా బాలశక్తి కార్యక్రమాన్ని భాగస్వామ్యం చేస్తూ,నిర్మల్ గ్రామీణ కేజీబీవి పాఠశాలో గురువారం విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ జి. రాధిక హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న 45 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బాలశక్తీ కార్యక్రమాన్ని భాగస్వామ్యం చేస్తూ, విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్యవివాహాలు, బాల్య వివాహ నిర్మూలన చట్టం-2006, వివిధ హెల్ప్ లైన్ నెంబర్లు 100, 1098 ,181, 1930, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులంతా అన్ని అంశాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అధికారులు తెలిపారు. విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలు వివరించారు. విద్యార్థులచే భేటీ బచావో భేటీ పడావో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిసిపిఓ మురళి, మిషన్ శక్తి జెండర్ స్పెషలిస్ట్ జ్యోతి, చైల్డ్ హెల్ప్ లైన్ అధికారి శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులను పరిరక్షించాలి



ధర్మారం :అమృత్ తెలంగాణ: బాలల హక్కులను పరిరక్షించాల్సిన భాద్యత ప్రతీ ఒక్కరిపై ఉందని జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ మెంబర్ ఐ.నిర్మల అన్నారు మండలంలోని పత్తిపాక ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో బుధవారం రోజు ఏర్పాటు చేసిన బాలల హక్కుల అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నెంబర్ ఐ నిర్మల పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ చిన్న పిల్లలను పనులకు పంపించకూడదని, బాల కార్మిక వ్యవస్థని ఎవరుకూడా ప్రోత్సాహించకూడ దని నేటి పిల్లలే రేపటి పౌరులు కాబట్టి బడి వయసు పిల్లలు ప్రతి ఒక్కరిని విధిగా పాఠశాలల్లో చేర్పించి దేశ భవిష్యత్తుకై పాటు పడాలని కోరారు. ఈ సందర్భంగా బాలల హక్కుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.బాల్యవివాహాలు ప్రోత్సాహించవద్దని, పిల్లల హక్కుల పరిరక్షణ కోసం ఎలాంటి సమస్యలు ఎదురైనా 1098 నంబర్ కు ఫోన్ చేసి తమ సహకారన్ని పొందవచ్చని సూచించారు. ఫోక్సో చట్టం గురించి ఈ సందర్బంగా తెలియజేసారు తల్లిదండ్రులు లేని పిల్లలు ఎవరైనా ఉంటే తమకు సమాచారం అందిస్తే వారికి రెసిడెన్షియల్ విద్యను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయు లు కే.పి.నరేందర్ రావు, నూతి మల్లయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు బాల బాలికలు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఈనెల 10వ తేదీన నిర్వహించబోవు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం రోజున 1 నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులిపురుగులను నివారించే అల్బెండజోల్ మాత్రలను అందించాలన్నారు. ఈ మాత్రల ద్వారా పిల్లల్లో రక్తహీనత సమస్య తగ్గుతుందన్నారు. విద్యాశాఖ, ఏఎన్ఎం, అంగన్వాడి లు సమన్వయంగా పనిచేసి ఏ ఒక్కరికి విడిచిపెట్టకుండా మాత్రలను అందివ్వలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇచ్చి, వయసులవారిగా మాత్రల డోస్ ఇవ్వాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ మాత్రలు ఇంటికి ఇవ్వరాదన్నారు. భోజనం తర్వాతనే ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలన్నారు. మాత్రలు వేసే ప్రదేశంలో తగినంత త్రాగునిరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రత్యేక షెడ్యూల్ ను ఏర్పరుచుకొని నులిపురుగుల నిర్మూలన మాత్రలను అందరికీ అందివ్వాలన్నారు. ప్రజలకు ఆల్బెండజోల్ మాత్రల ఉపయోగలపై విస్తృత అవగాహన కల్పించి, పిల్లలందరూ మాత్రలు తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. 10 వ తేదీన మాత్రలు తీసుకొనివారికి 17వ తేదిన మాప్ అప్ డే నిర్వహించి మాత్రలను అందించాలన్నారు. జిల్లాలో దాదాపు 1 లక్షా 96 వేల మంది 1 నుంచి 19 సంవత్సరాల వయసు గలవారు ఉన్నారని తెలిపారు. అనంతరం జిల్లాలో గల ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రుల్లో జరుగుతున్న వైద్య చికిత్సల వివరాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్, ఖానాపూర్, భైంసా, నర్సాపూర్.జి ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేలా కృషి చేయాలన్నారు. ఆయా ఆసుపత్రుల్లో ఇప్పటివరకు జరిగిన సీజేరియన్, సాధారణ ప్రసవాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో సురక్షిత ప్రసవాలు జరుగుతాయనే నమ్మకం ప్రజల్లో కల్పించాలని తెలిపారు. సాధారణ కాన్పులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రుల్లో అవసరమగు వైద్య పరికరాల, సిబ్బంది వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశాలలో డిఎంహెచ్ఓ రాజేందర్, డిఇఓ పి. రామారావు, సిపిఓ జీవరత్నం, డిపిఓ శ్రీనివాస్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ అధికారి రాజేశ్వర్ గౌడ్, మెప్మా పిడి సుభాష్, ఏసిడిపిఓ నాగలక్ష్మి, వైద్యాధికారులు, వైద్యులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ విద్యార్థులు చిన్ననాటి నుండే పుస్తక పఠనం అలవాటు చేసుకోవడం ద్వారా తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ రాజర్షి షా పేర్కొన్నారు. బుధవారం నాడు ఆదిలాబాద్ లోని బాలికల ఉన్నత పాఠశాలలో నేషనల్ బుక్ ట్రస్ట్ వారు పుస్తక పరిక్రమ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న సంచార పుస్తక ప్రదర్శన వాహనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పిల్లలు పుస్తక ప్రదర్శన లోని పుస్తకాలు చదవడం తో పాటు, అమ్మా నాన్న లు ఖర్చుల కొరకు ఇచ్చే డబ్బులను పొదుపు చేసి పుస్తకాలు కొనుగోలు చేసి ఇంటివద్ద చదివే అలవాటు చేసుకోవాలని అన్నారు. తాను కూడా పుస్తకాలు చదవడం ద్వారానే ఈ స్థాయికి వచ్చానని విద్యార్థులకు తెలిపారు. సంచార పుస్తక ప్రదర్శన వాహనం జిల్లాలో నాలుగు రోజులు వివిధ పాఠశాలలను సందర్శిస్తుందని, దీనిని ఆయా పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకొనే విధంగా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇదే సందర్భంలో బాలికల ఉన్నత పాఠశాలలో పుస్తకమిత్ర సంస్థ అందించిన ? 40000 ల విలువగల పుస్తకాలతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. పిల్లల్లో సృజనాత్మక రచన పెంపొందించడానికి నేషనల్ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు కథా రచనపై అవగాహన కార్యక్రమాన్ని రిసోర్స్ పర్సన్ అశోక్, దేవ్ రావు లు నిర్వహించారు. పిల్లలచే కథలు రాయించారు. ఇంకను విద్యార్థులకు పుస్తక పఠనం అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖాధికారి టి. ప్రణీత, మండల విద్యాధికారి సోమయ్య, ప్రధానోపాధ్యాయులు కె. రమేష్ రెడ్డి, నేషనల్ బుక్ ట్రస్ట్ సమన్వయ కర్తలు అశోక్, దేవ్ రావు, సెక్టోరల్ అధికారి సుజాత్ ఖాన్, పాఠశాల ఉపాధ్యాయులు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన అన్ని సివిల్ వర్క్స్ ఈ మాసాంతం లోగ త్వరతగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.





అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన అన్ని సివిల్ వర్క్స్ ఈ మాసాంతం లోగ త్వరతగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంగన్వాడీ కేంద్రాల మరమ్మతులు, మరుగుదొడ్లు, తాగునీరు, పూర్తైన ఇందిరమ్మ మోడల్ గృహాల గ్రౌండింగ్ పై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల్లో 200 మరుగుదొడ్లు నిర్మించడానికి ప్రభుత్వం నుండి అనుమతులు లభించగా, అందులో ఇప్పటివరకు 80 పూర్తవడం జరిగిందని తెలిపారు. 44 తాగునీటికి పనులలో ఇప్పటి వరకు 24 పనులు పూర్తి చేసి నీరు అందించడం జరుగుతుందని అన్నారు. పూర్తయిన పనులకు ఇప్పటివరకు బిల్లులు చెల్లించడం జరిగిందని, మిగిలిన నిర్మాణ పనులను ఈ మాసాంతం పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. 17 గ్రామాలలో నిర్మించే మోడల్ ఇందిరమ్మ ఇండ్లనిర్మాణ పనులకు ఉచితంగా ఇసుక సరఫరా చేయడానికి సంబంధిత తాసిల్దార్లు 24 గంటల్లో అనుమతులు ఇవ్వాలని అన్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున నిర్మించే మోడల్ ఇందిరమ్మ ఇళ్లను ఈ నెల చివరి వరకు పూర్తిచేయాలని సంబంధిత ఇంజినీర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వినోద్ కుమార్, DWO సబిత, అదనపు సీడీపీఓ మిల్కా, సీడీపీవోలు, సూపర్వైజర్లు, PD హౌసింగ్, AD మైన్స్, ఇంజినీరింగ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




తొగుట :అమృత్ తెలంగాణ: టెక్నాలజీ బాగా పెరిగింది, టెక్నాలజీ మంచి గురిం చి అందిపుచ్చుకోవాలని, మనిషి మనుగడా టెక్నా లజీతో ముడిపడి ఉందని తొగుట ఎస్ఐ రవి కాంత్ రావు సూచించారు. బుధవారం సైబర్ జాగ్రూక్త దివాస్ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం "కస్తూర్బా గాంధీ రెసిడెన్షియల్ పాఠశాల తొగుట' విద్యార్థినులకు ప్రస్తుతం జరుగు తున్న సైబర్ నేరాల గురించి, సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ టెక్నాలజీ మంచి గురించి అంది పుచ్చుకోవాలని, మనిషి మనుగడా టెక్నాలజీతో ముడిపడి ఉందని, అదే సమయంలో సైబర్ నేరా లపై అప్రమత్తంగా ఉండాలని సూచంచారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపించే మెసేజ్ లకు రెస్పాం డ్ కావద్దని అన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి డబ్బులు పోగొట్టుకుంటున్నారని తెలిపారు. జాబ్స్ ఉన్నాయి, ఆఫర్లు ఉన్నాయి, గిఫ్ట్ లు వస్తాయని, ఎన్నో రకాలుగా మోసం చేస్తున్నారని వాటిని అన్ని టినీ దృష్టిలో పెట్టుకోవాలని పేర్కొన్నారు. మేము మిలిటరీ ఆఫీసర్లం, తక్కువ రేటుకు కార్లు, బైకులు అమ్ముతామని, జాబ్స్ ఇప్పిస్తామని రకరకాలుగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని వివరించారు. అన్నిటిపై అప్రమత్తంగా ఉండాలని, ఏమరపాటుగా ఉంటే సైబర్ నేరగాళ్ల వలలో చిక్కినట్లే గుర్తు చేశా రు. గుర్తు తెలియని వ్యక్తులు పంపించే బ్లూ కలర్ లింక్స్, గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే రెస్పాం డ్ కావద్దని చెప్పారు. మన యొక్క బ్యాంకు డీటె యిల్స్, ఓటీపీ నెంబర్లు ఎవ్వరికీ చెప్పవద్దని అన్నా రు. సైబర్ నేరస్తుల వలలో చాలామంది ఉద్యో గస్తులు యువకులు, విద్యార్థినిలు మహిళలు మోసపోతున్నారని తెలిపారు. డబ్బులు ఊరికే రావు అత్యాశకు పోయి డబ్బులు పోగొట్టుకొని మోసపోవద్దని అన్నారు. సైబర్ నేరాల నివారణ గురించి తెలంగాణ పోలీసులు సైబర్ సెల్ కో ఆర్డి నేషన్ సెంటర్ ఏర్పాటు చేసిందని తెలిపారు. మీకు తెలిసిన వారెవరైనా, మీ బంధువులు, స్నేహితులు సైబర్ నేరాల బారిన పడితే 24 గంటల లోపు 1930 కాల్ చేసి కంప్లైంట్ చేయాలని సూచించా రు. సిద్దిపేట జిల్లాలో సైబర్ నేరాల నివారణ గురిం చి షీటీమ్ సిబ్బంది, పోలీస్ కళాబృందం కనువిప్పు అనే కార్యక్రమాల ద్వారా పోలీస్ అధికారులు సిబ్బంది ప్రతిరోజూ గ్రామాలలో అవగాహన కార్య క్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.










బుధవారం అదిలాబాద్ జిల్లా జైనద్ మండలం బోరజ్ నూతన ఎంపిడిఓ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

# కేజీవిబి వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ



నెల్లికుదురు :అమృత్ తెలంగాణ: నెల్లికుదురు మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీ విద్యాలయం (కేజీవిబీ) వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినట్లు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపాడు. బుధవారం వసతి గృహంలోని కిచెన్ షెడ్డు, డైనింగ్ హాల్, క్లాస్ రూమ్, స్టోర్ రూమ్, పరిసరాలను బుధవారం పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డైట్ మెనూ ప్రకారం పక్కాగా అమలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన, ఆహారాన్ని అందించాలని సూచించారు, స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తూ ఉండాలని, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు, విద్యార్థుల యొక్క మానసిక, ఆరోగ్యం స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు, మానసిక వికాస తరగతులను నిర్వహించాలని తెలిపారు, వసతి గృహంలోని పరిసరాలలో ప్రతినిత్యం సానిటేషన్ నిర్వహించాలని సూచించారు,భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ వంటలు తయారు చేయాలన్నారు,మండల ప్రత్యేక అధికారులు వారి సాధారణ పర్యటనలో భాగంగా అన్ని వసతి గృహాలను సందర్శించాలని సూచించారు, విద్యతోపాటు క్రీడలు, మానసిక వికాసంపై మంచి ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తాసిల్దార్ కోడి చింతల రాజు ఎమ్మార్వై రెహమాన్ కేజీబీవీ ప్రిన్సిపల్ ఇల్లందుల సుమలత, సిబ్బంది పాల్గొన్నారు.






బుధవారం అదిలాబాద్ జిల్లా లో కొత్తగా ఏర్పడిన సాత్నాల మండలం లో నూతన \MRO కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

# బుద్ధ విహార్ నిర్మాణానికి భూమి పూజ



అమృత్ తెలంగాణ: సారంగాపూర్: మండల కేంద్రంలో బుద్ధ విహార్ నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా బౌద్ధ గురువు ఆశ్వంత్ జిత్ ప్రత్యేక పూజలు నిర్వహించి విహార్ నిర్మాణ పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నక్క రాజన్న, ప్రదీప్, ప్రవీణ్, అరుణ 50 మంది బౌద్ధులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదా డిమాండ్‌ను పునరుద్ధరించండి

అమరావతి : అమృత్ తెలంగాణ: ఫిబ్రవరి 5.రాష్ట్రానికి ప్రత్యేక హోదా డిమాండ్‌ను పునరుద్ధరించాలని సిపిఎం రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. రాష్ట్రానికి హోదా ఇస్తే పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చి ప్రజలకు ఉపాధి పెరుగుతుందని వెల్లడించారు. ప్రత్యేకహోదా ఏజెండాను పక్కన పెట్టడమే పెద్ద తప్పు అన్నారు. ఈ నెల 1,2,3 తేదీల్లో నెల్లూరులో జరిగిన సిపిఎం 27వ రాష్ట్ర మహాసభ నిర్ణయాలను విజయవాడలోని బాల్సోత్సవ భవన్‌లో బుధవారం ఆయన వివరించారు. రాష్ట్రానికి హోదా వస్తేనే పెట్టుబడులు, పరిశ్రమలు వస్తాయని, ఉపాధి కూడా పెరుగుతుందన్నారు. బీహార్‌కు ప్రత్యేక హోదా కల్పించాలని జెడియు నిరంతరం పోరాటం చేస్తున్నదన్నారు. మన రాష్ట్రానికి రావాల్సిన హోదాను మాత్రం తాకట్టు పెట్టారని విమర్శించారు. చట్టపరంగా రావాల్సిన నిధులు, ప్యాకేజ్‌లను తీసుకురావడం లేదన్నారు. హోదా వస్తే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కార్పొరేట్ల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండదన్నారు. ప్రజలపై భారాలు వేస్తే మోయగలిగే పరిస్థితిలో లేరని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాస్తవాలు గుర్తించడాన్ని ఆయన ఆహ్వానించారు. ప్రజల ఆదాయాలు పడిపోతున్నాయని, భారాలు భరించలేని స్థితిలో లేరనే అంశాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేతో తేటతెల్లమయిందన్నారు. ఈ అంశాలను తాము గతంలోనే చెప్పామని వివరించారు. ప్రజల ఆదాయాలు పెరిగితేనే ఆర్థిక వ్యవస్థ ముందుకు వెళుతుందన్నారు. రాయితీలు ఇచ్చి ప్రజల ఆదాయం పెంచే అంశాలను ఆలోచించాలని కోరారు. ప్రభుత్వ ఖజానా ఖాళీ అయ్యిందని ఎన్నికల్లో ప్రచారం చేసిన చంద్రబాబుకు ప్రజల అప్పుల్లో ఉన్న సంగతి తెలియదా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం పెండిరగ్‌లో ఉంచిన విద్యుత్ చార్జీల పాపాన్ని కూటమి ప్రభుత్వం ప్రజల నెత్తిన వేసిందన్నారు. చరిత్రలో ఎప్పుడూ లేనట్లుగా భారాలు మోపారని, ఆ సమయంలో ప్రజలు భరించలేరని తాము చెప్పినా వినలేదన్నారు. ప్రజలపై భారాలు మోపబోమని చెప్పిన మాటకు కట్టుబడి ఉండాలని కోరారు. ప్రభుత్వ ఆస్తులను అమ్మి రాష్ట్ర ఖజానాను నింపుకునే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసిందని, ఈ నిర్ణయాన్ని తాము సమర్థించబోమన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన బకాయిలపై దృష్టిసారించాలన్నారు. కేంద్రం ఇప్పటికే రూ. 20వేల కోట్ల బకాయి ఉందని, పోలవరం నిర్వాసితులకు నిధులు ఇవ్వాలని తెలిపారు. కాంట్రాక్టులకు మేలు జరిగేలా పోలవరం నిర్మాణ అంచనాలు పెంచుతున్న ప్రభుత్వం నిర్వాసితులపై శ్రద్ధ చూపడం లేదన్నారు. ప్రాజెక్టు అంచనాలను సవరిస్తున్న ప్రభుత్వం పునరావాస ప్యాకేజ్‌ను ఎందుకు పెంచడం లేదని నిలదీశారు. 18 ఏళ్లు నిండిన నిర్వాసితులకు ప్యాకేజ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతేడాది వెనుకబడిన జిల్లాలకు ప్రకటించిన బడ్జెట్‌లో ఇప్పటివరకు ఒక్కరూపాయి కూడా విడుదల చేయలేదని చెప్పారు. కేంద్రం నుంచి నిధులు రాబట్టకుండా రాష్ట్రాన్నిఎలా అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం టిడిపి, జెడియులపై ఆధారపడి వుందని ఆంధ్ర, బీహార్ రాష్ట్రప్రభుత్వాలు కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తే తక్షణమే నిధులు వస్తాయని అన్నారు. ఆంధ్రుల ఆత్మ గౌరవమే ప్రధాన నినాదంగా ఏర్పాటైన టిడిపి తెలుగు ఆత్మ గౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టిందని విమర్శించారు. కేంద్రంతో పోరాడి నిధులు తెచ్చుకునే సంప్రదాయాన్ని ఎన్‌టి రామారావు తీసుకొచ్చారని, ఇప్పుడు ఆయన ఉద్దేశాలకే టిడిపి సమాధి కడుతోందని విమర్శించారు. వెనుకబడిన జిల్లాలకు రూ. 1.30లక్షల కోట్లు ప్యాకేజ్ ఇవ్వాల్సి ఉందన్నారు. రాజధానికి నిధులు ఇవ్వకుండా రూ. 12వేల కోట్ల అప్పు కేంద్రం ఇప్పిస్తుందని, ఇది ప్రజలపై పడే భారం కాదా అని ప్రశ్నించారు. కేంద్రం నుంచి రావాల్సిన వాటిని పోరాడి తీసుకొస్తేనే రాష్ట్రఅభివృద్ధి వేగంగా పరుగులు తీస్తుందని చెప్పారు. విశాఖస్టీల్ ప్లాంట్‌ను మూసేందుకు మిట్టల్ తీసుకొచ్చే ఫ్యాక్టరీ కోసం ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారే తప్ప ప్రభుత్వ రంగంలో రావాల్సిన కడప ఉక్కు ఫ్యాక్టరీని అడగటం లేదన్నారు.




8 నెలల్లోనే ప్రభుత్వంపై అసంతృప్తి

టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన 8 నెలల్లోనే ప్రజల్లో తీవ్ర అసంతప్తి ఏర్పడిందని చెప్పారు. వైఎస్ జగన్ విధానాలను తిరస్కరించి కూటమిపై నమ్మకంతో ప్రజలు గెలిపించారని చెప్పారు. ఈ నమ్మకాన్ని నిలబెట్టుకోకుండా జగన్ విధానాలనే కొనసాగిస్తోందని విమర్శించారు. స్మార్ట్‌మీటర్ల అంశంలో గత ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వానికి తేడా లేదన్నారు. అదానీ కోసం మాజీముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకొచ్చిన మీటర్లను కొనసాగిస్తోందన్నారు. విద్యుత్ వినియోగదారులకు ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ మీటర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ మీటర్లు అనేక చోట్ల విద్యుత్ బిల్లు అధికంగా వస్తున్నాయని చెప్పారు. సెకి ఒప్పందంలో అవినీతి జరిగిందని అమెరికాలో విచారణ జరుగుతోందన్నారు. తక్కువగా వచ్చే విద్యుత్‌ను యూనిట్‌కు రూ. 2.49ల చొప్పున 25 ఏళ్లపాటు ఎందుకు కొనసాగించాలని ఈ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మొట్టమొదటి సంతకం చేసిన డిఎస్సికి అతీగతి లేదన్నారు. సాల్ట్ పేరుతో ప్రకటించిన పోస్టులను కూడా కోతలు పెట్టేందుకు ప్రయత్నం జరుగుతోందన్నారు. విద్యా విధానాన్ని ముక్కలుముక్కలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు, జూనియర్ కళాశాలలను విలీనం చేసి కాంట్రాక్టు లెక్చరర్లను ఇంటికి పంపే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఉపాధి పెంచకుండా ప్రజల ఆదాయాలు ఎలా పెరుగుతాయని ప్రశ్నించారు. ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేస్తేనే ప్రజల్లో ఉన్న అసంతృప్తి తొలగిపోతుందన్నారు.

స్పష్టత లేని పి4 విధానం

చంద్రబాబు విజన్ 2047 పేరుతో తీసుకొచ్చిన పి4 విధానంపై స్పష్టత లేదన్నారు. విజన్2020నే ఫెయిలైందని, మరలా 2047 తీసుకొచ్చారని తెలిపారు. ఉగాది నుంచి అమలు చేస్తామని చెబుతున్న పి4 విధానంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజల పాత్ర, దీనివల్ల వారికి కలిగే లాభం ఏమిటో చెప్పాలని కోరారు. సమాజపరమైన వనరులను భూమి తదితర ప్రజల ఆస్తులను ప్రైవేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకు ఈ విధానం తీసుకొచ్చారని విమర్శించారు. ప్రజల ఆస్తుల లూఠీ చేయడానికే పి4 తప్ప ఉద్ధరించడానికి కాదన్నారు. ఉగాది నుండి హడావుడిగా అమలు చేయకుండా దీనిపై అసెంబ్లీలో చర్చ పెట్టడంతో పాటు అఖిలపక్షం ఏర్పాటు చేయాలని చెప్పారు. పి4 పేరుతో ప్రజల మాడు పగలగొట్టి ఆస్తులను కార్పొరేట్‌కు అప్పగిస్తామంటే తాము అంగీకరించబోమన్నారు. కమ్యూనిస్టులను మారాలని చెబుతున్న చంద్రబాబు మారుతున్న ప్రపంచాన్ని గుర్తించడం లేదన్నారు. ప్రైవేట్ కంపెనీలు దివాళా తీయడంతో అమెరికా,యూరప్ వంటి దేశాలు కూడా ప్రభుత్వ రంగాన్ని బలపర్చుకుంటున్నాయని చెప్పారు. ప్రభుత్వ రంగాన్ని బలపర్చుకునే విధంగా చంద్రబాబు విధానాలను మార్చుకోవాలని చెప్పారు.

# అపరాల ధరల పతనం

గుంటూరు జిల్లా అమృత్ తెలంగాణ:, ఫిబ్రవరి 5. : గుంటూరు, పల్నాడు జిల్లాల్లో అపరాల సాగు ఈ ఏడాది ఆశించిన స్థాయిలో లేకున్నా ధరలు మాత్రం గణనీయంగా తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావంగా వ్యాపారులు చెబుతున్నారు. దీంతో భారీగా పెట్టుబడులు పెట్టి సాగు చేసిన రైతులకు నిరాశ ఎదురవు తోంది. రాష్ట్రంలో ఉత్పత్తులు బాగున్నా ఇతర దేశాల నుంచి దిగుమతులతో శనగ, కంది ధరల పతనానికి దారితీసింది. ఆస్ట్రేలియా నుండి శనగ దిగుమతులు, మయన్మార్ నుండి కందుల దిగుమతి వల్ల ఉమ్మడి జిల్లాలో ఈ పంటలను సాగు చేసిన రైతులకు నష్టాలు మిగులుస్తున్నాయి. గత రెండు నెలల కాలంలో శనగ, కంది, మినుము, పెసర ఉత్పత్తులకు క్వింటాల్‌కు సగటున రూ. 3 వేల వరకు ధర తగ్గింది. కేంద్ర ప్రభుత్వం 2026 మార్చి వరకు దిగుమతులకు అవకాశం కల్పించడం వల్ల పప్పు ధాన్యాల ధరలు మరింత తగ్గే అవకాశం ఉందనియ వ్యాపార వర్గాలు తెలిపాయి. ఒకవైపు ధరల్లేక మరోవైపు పెరుగుతున్న సాగువ్యయం వల్ల రైతులకు నిరాశ మిగులుతోంది. ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సాహం లేకపోవడం వల్ల 2024–25 వార్షిక సంవత్సరంలో ఖరీఫ్, రబీలో అపరాల సాగు గణనీయంగా తగ్గింది. ఖరీఫ్‌లో ఆగస్టు 31, సెప్టెంబరు 1న సంభవించిన తుపాను వల్ల అతి భారీ వర్షాలతో అపరాల పంటలు నీటమునిగి దెబ్బతిన్నాయి. ఉత్పత్తి కూడా తగ్గింది. కొన్ని ప్రాంతాల్లో మాత్రం సెప్టెంబరు తరువాత సాగు చేసిన శనగ పంటకి వర్షాలు సానుకూలంగా మారి దిగుబడులు ఆశాజనకంగావున్నాయి. ధరల లేమి రైతులను కలవరపరుస్తోంది. గతేడాది ఇదే రోజుల్లో కందులు క్వింటాళ్ రూ. 10–12 వేలు పలకగా ప్రస్తుతం



రూ. 6500–7500 మాత్రమే పలుకుతోంది. మినుములు, పెసల ధరల పరిస్థితి కూడా ఇంతే ఉంది. శనగ ధరలు క్వింటాళ్ గతేడాది రూ. 8 వేల వరకు పలకగా ఇప్పుడు రూ. 5 వేలకు తగ్గాయి. గరిష్టంగా అన్ని రకాల అపరాల ఉత్పత్తులకు క్వింటాళ్‌కు రూ. 3 వేల వరకు తగ్గాయి. అయితే హోల్‌సేల్ మార్కెట్‌లో కొంత ధరలు తగ్గినా రిటైల్ మార్కెట్‌లో ధరలు తగ్గడం లేదు. ప్రధానంగా మాల్స్‌లో కంది పప్పు, మినప గుళ్ల ధరలు కిలో రూ. 130కు విక్రయిస్తున్నారు. మార్కెట్‌లో ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులపై సంబంధిత శాఖలు జోక్యం చేసుకుని వినియోగదారుడికి వెసులుబాటు కల్పించేందుకు కృషి చేయడం లేదు.

రబీ రైతుల దిగాలు

ప్రస్తుత రబీ సీజన్‌లో రెండో పంటగా అపరాలు సాగు చేసిన రైతులు దిగాలుగా ఉన్నారు. రబీలో గురటూరు జిల్లాలో 1.84 లక్షల ఎకరాల్లో పంటలు వేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు 1.48 లక్షల ఎకరాల్లో సాగైంది. పల్నాడు జిల్లాలో 1.40 లక్షల ఎకరాల అంచనాకుగాను లక్షా 10 వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలను సాగయ్యాయి. రెండు జిల్లాల పరిధిలో కనీస విస్తీర్ణంలోనే దాదాపు 66 వేల ఎకరాల్లో రబీ సాగవ్వలేదని అధికార వర్గాలు తెలిపాయి. కృష్ణా డెల్టా పరిధిలో వరి స్థానంలో రబీ సాగుకు ఎక్కువ మంది రైతులు జొన్న, మొక్కజొన్న, మినుము, పెసరకు మొగ్గుచూపారు. రబీ సీజన్‌లో 2,500 ఎకరాల్లో వరి సాగు చేశారు. ఖరీఫ్‌లో వరి కోతల తరువాత రబీలో జొన్న సాగు ఈ ఏడాది 49 వేల ఎకరాల్లో సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు 26 వేల ఎకరాల్లోనే సాగు చేశారు. మొక్కజొన్న 52 వేల ఎకరాలకు గాను 46 వేల ఎకరాలలో సాగు చేశారు. మినుము, పెసర, శనగ తదితర పంటలు 90 వేల ఎకరాల్లో వేస్తారని అంచనా ఉండగా 76 వేల ఎకరాల్లో సాగు చేశారు. పల్నాడు జిల్లాలో 10 వేల ఎకరాల్లో కంది సాగు చేయాల్సి ఉండగా 5800 ఎకరాలు, 30 వేల ఎకరాల్లో శనగ సాగు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 17 వేల ఎకరాల్లో సాగు చేశారు. పల్నాడు జిల్లాలో 60 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు కేవలం 30 వేల ఎకరాల్లోనే సాగైంది. 21 వేల ఎకరాల్లో మొక్కజొన్న వేస్తారని భావించగా ఇప్పటి వరకు 25 వేల ఎకరాల్లో సాగు చేశారు. పొగాకు విస్తీర్ణం 4200 ఎకరాలకు గాను 14 వేల ఎకరాల్లో సాగు చేశారు. ఇతర పంటలు 9 వేల ఎకరాల్లో సాగు చేశారని అధికార వర్గాలు తెలిపాయి.


# నాని 'జెండా పై కపిరాజు' హీరోయిన్ పెళ్లి!



నేచురల్ స్టార్ నాని సరసన 'జెండా పై కపిరాజు' అనే చిత్రంలో నటించింది. దక్షిణాదిన నాలుగు ప్రధాన భాషల్లో నటించింది పార్వతి నాయర్. నేచురల్ స్టార్ నాని సరసన 'జెండా పై కపిరాజు' అనే చిత్రంలో నటించింది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళంలో పలు చిత్రాలతో పాపులరైన ఈ బ్యూటీ ఇప్పుడు పెళ్లితో జీవితంలో సెటిలవుతోంది. పార్వతి నాయర్, చెన్నైకి చెందిన వ్యాపారవేత్త అశ్రిత్ అశోక్‌ను వివాహం చేసుకోనుంది. వారి బంధాన్ని ఇరు కుటుంబాలు ఆమోదించాయి. నిశ్చితార్థ వేడుక ఇటీవల చెన్నైలో జరిగింది. మెహందీ , హల్దీ సహా ప్రీవెడ్డింగ్ వేడుకలు ఫిబ్రవరి 6న చెన్నైలో ప్రారంభం కానున్నాయి. పార్వతి తన ఇన్‌స్టాగ్రామ్‌లో నిశ్చితార్థ ఫోటోలను షేర్ చేయగా ఆన్‌లైన్‌లో వైరల్ అయ్యాయి. ఓ కార్యక్రమంలో కలిసాక మాటలు కలిసాయని ఇప్పుడు ప్రేమలో ఉన్నామని పార్వతి వెల్లడించారు. కొన్ని నెలల పాటు ఈ జంట డేటింగ్ సాగింది. చెన్నైలో మలయాళం, తెలుగు సంప్రదాయాలను అనుసరించి తల్లిదండ్రుల ఆమోదంతో వివాహం చేసుకుంటున్నామని, వివాహానంతర వేడుకలు కేరళలో జరుగుతాయని నాయర్ వెల్లడించారు. అయితే పార్వతి నాయర్ వివాహ తేదీని ఇంకా ప్రకటించలేదు. కమల్ హాసన్ –ఉత్తమ విలన్, గౌతమ్ మీనన్ యెన్నై అరిందాల్ (ఎంతవాడు కానీ– అనుష్క), ఎంగిట్ట మోతాతే, నిమిర్ వంటి చిత్రాలలో తన నటనతో మెప్పించింది. దళపతి విజయ్ నటించిన బ్లాక్ బస్టర్ మూవీ 'ది గోట్'లో కూడా ఒక చిన్న పాత్ర పోషించింది. 2025 ఫిబ్రవరి 7న విడుదల కానున్న 'అలంబన' చిత్రంలో పార్వతి కీలక పాత్ర పోషించారు. పెళ్లి తర్వాత నటిస్తుందా లేదా? అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది.

# అందాల మీను కవర్ స్టిల్ చూశారా!

'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి ఈ ఏడాది మరిన్ని పెద్ద సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి ఈ ఏడాది మరిన్ని పెద్ద సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. 2025ను ఆరంభంలోనే బిగ్గెస్ట్ సక్సెస్‌తో ప్రారంభించింది. గత ఏడాది సంక్రాంతికి వచ్చిన 'గుంటూరు కారం' సినిమాలో సెకండ్ హీరోయిన్ పాత్రలో కనిపించడంతో పాటు, ఆ సినిమా పెద్దగా ఆడకపోవడంతో జనాలు ఈ అమ్మడిని పట్టించుకోలేదు. కానీ లక్కీ భాస్కర్‌లో మంచి నటనతో పాటు, ఆ సినిమాకు హిట్ టాక్ దక్కడం వల్ల వరుసగా ఆఫర్లు దక్కాయి. లక్కీ భాస్కర్ సమయంలోనే మట్కా సినిమాతో ఫ్లాప్‌ని చవి చూసింది. టాప్ లిస్ట్ ఇదే! గత ఏడాది 'లక్కీ భాస్కర్' సినిమాతో విజయాన్ని సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి, ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో సక్సెస్‌ను సొంతం చేసుకుంది. తక్కువ సమయంలోనే రెండు పెద్ద విజయాలను సొంతం చేసుకున్న నేపథ్యంలో టాలీవుడ్‌లో ఈ అమ్మడు మోస్ట్ బిజీ హీరోయిన్‌గా మారే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే నవీన్ పొలిశెట్టి హీరోగా రూపొందుతున్న సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. ఆ సినిమాకు సంబంధించిన టీజర్ ఇటీవల విడుదల అయ్యింది. అనగనగా ఒక రాజుతో మీనాక్షి మరో విజయాన్ని తన ఖాతాలో ఇదే ఏడాది వేసుకునే అవకాశాలు ఉన్నాయి. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న సంక్రాంతికి వస్తున్నాంతో ఈ అమ్మడి పారితోషికం అమాంతం పెరిగిందట. సినిమాలతోనే కాకుండా అప్పుడప్పుడు ఇలా అందాల ఆరబోత ఫోటో షూట్స్‌తోనూ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటుంది. తాజాగా ప్రముఖ మ్యాగజైన్ కవర్ పేజ్‌పై పూజా హెగ్డే కన్నుల విందు చేసింది. స్టైలిష్ గాగుల్స్‌తో విభిన్నమైన ఔట్ ఫిట్‌తో క్లోజప్‌లో ఈ అమ్మడి అందాల ఆరబోత అదిరి పోయింది. ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ ఐకాన్‌గా ఈ కవర్‌పై మీనాక్షి చౌదరి కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బిగ్గెస్ట్ హిట్‌ను దక్కించుకోవడంతో జోరు మీదున్న ఈ అమ్మడికి ముందు



ముందు ఇలాంటి స్పెషల్ కవర్ స్టిల్స్ మరిన్ని దక్కే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ప్రస్తుతానికి ఈ అమ్మడు సంక్రాంతికి వస్తున్నాం సినిమాను ఎంజాయ్ చేస్తోంది. గత నెల రోజులుగా సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొంటూనే ఉంది. వెంకటేష్, మీనాక్షి చౌదరితో కలిసి తగ్గకుండా ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది. ఇద్దరు హీరోయిన్స్ ఉన్నా సినిమాలో ఎవరి ప్రాముఖ్యత వారికి ఉంది. అందుకే మీనాక్షికి సైతం ఈ సినిమాతో మంచి గుర్తింపు దక్కింది.

ఆకట్టుకునే అందంతో పాటు అలరించే నటన ప్రతిభ ఉన్న ఈ అమ్మడు టాలీవుడ్‌లో ముందు ముందు స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు ఉన్నాయి. మహేష్ బాబుతో లీడ్ పెయిర్ కోసం, ప్రభాస్‌తో నటించడం కోసం వెయిట్ చేస్తున్నట్లుగా ఈ అమ్మడు ఆమధ్య తన మనసులో మాట చెప్పుకొచ్చింది.


# అజిత్ 'పట్టుదల'.. తెలుగు ఓపెనింగ్స్ సంగతేంటి??

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ కాంపౌండ్ నుంచి వస్తున్న లేటెస్ట్ మూవీ పట్టుదల (తమిళ టైటిల్–విదామయూర్చి). కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ కాంపౌండ్ నుంచి వస్తున్న లేటెస్ట్ మూవీ పట్టుదల (తమిళ టైటిల్–విదామయూర్చి). సీనియర్ బ్యూటీ త్రిష హీరోయిన్ గా నటించగా మాగిజ్ తిరుమేని దర్శకత్వం వహించారు. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్ పై భారీ బడ్జెట్ తో సుభాస్కరన్ నిర్మించారు. ఇప్పటికే మూవీ షూటింగ్ కంప్లీట్ అవ్వగా.. పొంగల్ కు విడుదల కావాల్సింది. కానీ కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. స్టైలిష్ యాక్షన్ ఎంటర్టైనర్ గా



రూపొందిన పట్టుదల మూవీ.. ఫిబ్రవరి 6వ తేదీన రిలీజ్ చేస్తున్నట్లు కొద్ది రోజుల క్రితం మేకర్స్ అనౌన్స్ చేశారు. అప్పుడే ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. సినిమాపై హైప్ క్రియేట్ చేసేందుకు ట్రై చేస్తున్నారు. వరుస పోస్టర్లను రిలీజ్ చేస్తున్నారు.



ఆయేషాఖాన్ హాట్ ఇన్ బ్లాక్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com